ఏడాది బాలుడు అదృశ్యం

శంషాబాద్ రూరల్, ఆగస్టు 30 : నిద్రపోయిన ఏడాది బాలుడు అదృశ్యమైన ఘటన శుక్రవారం ఆర్‌జీఐఏ పీఎస్ పరిధిలో జరిగింది. సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని హుడా కాలనీకి చెందిన మురళి- స్వాతి రోజువారీ కూలీలుగా పనిచేస్తూ గుడిసెలో నివాసముంటున్నారు. గురువారం రాత్రి భోజనం చేసిన తర్వాత కొడుకు ఈశ్వర్‌తో కలిసి నిద్రపోయారు. శుక్రవారం తెల్లవారుజామున చూడగా బాబు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జూబ్లీహిల్స్ : యాంటీ లార్వా ఆపరేషన్ చేపడుతున్న డీసీ జాకియా సుల్తానా

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కమిషనర్ మాట్లాడుతూ.. దోమలు కుట్టకుండా ఫుల్‌డ్రెస్‌ను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనిత, ఉపాధ్యాయులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, జవాన్ రామాంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

జూబ్లీహిల్స్ : దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని యూసుఫ్‌గూడ డీసీ జాకియా సుల్తానా అధికారులకు సూచించారు. కృష్ణకాంత్ పార్క్‌లోని లేక్‌లో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. కొలనులో గంబూసియా చేపలు, ఆయిల్ బాల్స్ వదిలారు. శ్రీరాంనగర్ ఎస్‌పీహెచ్‌ఓ విజయనిర్మల, ఏఎంఓహెచ్ పి.సాల్మన్, ఎంటామాలజీ ఏఈ సావిత్రి, శానిటేషన్, ఎంటామాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీస్ పేర్కొన్నారు. నేతాజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో పేరుకుపోయిన చెత్తాచెదారం, నిల్వ ఉన్న నీటిని తొలగించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా వేయడానికి డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు. దోమల నివారణకు శుభ్రత పాటించాలని వివరించారు. నిలువ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వస్తుందని తెలిపారు. దోమలు, ఈగలు వాలకుండా చూసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను విడిగా స్వచ్ఛ ఆటోల్లోనే వేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలకృష్ణ, ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది సురేశ్, శ్రీశైలం, వినోద్, తేజ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఫ్రైడే డ్రైడే

మణికొండ : ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్ సూచించారు. పుప్పాలగూడ గార్డెన్‌లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. కాలనీలో పర్యటించి పలు అపార్ట్‌మెంట్స్ యజమానులకి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు అందించారు. ఆయన మాట్లాడుతూ.. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అధికారులు, సిబ్బంది సైతం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పుప్పాలగూడ గార్డెన్‌లో ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



నేతాజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డస్ట్ బిన్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

సాగర్‌ను శుద్ధి చేసి కబ్జాలను నివారించాలి

ఖైరతాబాద్ : హైదరాబాద్‌కే తలమానికంగా ఉన్న హుస్సేన్ సాగర్‌ను శుద్ధి చేసి , కబ్జాలను నివారించాలని తెలంగాణ గంగా తెప్పోత్సవ కమిటీ అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు ఓ ప్రకటనలో కోరారు. సాగర్‌లో వ్యర్థాలు కలుస్తూ అపరిశుభ్రంగా మారిపోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ శుద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, అలాగే చుట్టు జరిగిన కబ్జాలను అరికట్టి బాధ్యలపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఎంజీఐటీలో ఓరియంటేషన్ డే

మణికొండ : గండిపేట్‌లోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థుల ఓరియంటేషన్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వే ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ డీన్ సి.కె.ప్రసాద్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఫ్యాక్ట్ సెట్ టాలెంట్ అక్విజిషన్ (ఇండియా అండ్ ఫిలిప్సీన్స్) వైస్ ప్రెసిడెంట్ అనుష్మరంజన్, మైక్రాన్ సెంట్రల్ ఇంజనీరింగ్ ఆసియా హెడ్ డైరెక్టర్ శరత్ కె.దండాల హాజరైయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ కె.సుధాకర్‌రెడ్డి, కె.అంకమ్మ రావు, ప్రోగ్రాం కన్వీనర్ హరిలీలా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, వక్తలు

మౌలిక వసతులు కల్పించాలి

దర్గా ఖలీజ్‌ఖాన్‌లో కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ శశాంక

బండ్లగూడ,ఆగస్టు 30 : విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా విద్యాధికారి సుసిందర్‌రావును కలెక్టర్ శాంక ఆదేశించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన శుక్రవారం జిల్లా విద్యాధికారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను క్రీడలు, పాఠశాల అవరణం, మౌలిక వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలకు అవసరమైన సామగ్రితో పాటు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవో సుసిందర్ రావు అదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానం

బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

హిమాయత్‌నగర్, ఆగస్టు 30 : విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బాబు జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోని విద్యార్థినులకు ' సామాజిక భద్రత, యుక్త వయసులో వచ్చే సమస్యలకు పరిష్కార మార్గాలు' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థినులు అన్ని రంగాల్లో నైపుణ్యాలను పెంచుకుని జీవితంలో వెలుగులు నింపుకోవాలన్నారు. ఎన్‌జీవో సంస్థ నిర్వహించే ఇంటెన్షిప్ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులకు సర్టిఫికెట్స్, నగదును అందజేయడం జరుగుతుందని తెలిపారు. వాయిస్ ఫర్ గర్ల్స్ ఎన్‌జీవో సంస్థ ప్రతినిధి మౌనిక, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకురాలు డాక్టర్ దీపిక, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్ అభివృద్ధికి చొరవ చూపాలి

జూబ్లీహిల్స్, ఆగస్టు 30 : రహ్మత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. జీహెచ్‌ఎంసీ - 19 వ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాకియా సుల్తానాను శుక్రవారం యూసుఫ్‌గూడలోని సర్కిల్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

ఆప్కో కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 30 : ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చి వేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉపకమమిషనర్ రవికుమార్ వెల్లడించారు. ఆప్కో కాలనీలోని సర్వే నం.153/1లో చట్టవిరుద్ధంగా నిర్మించిన నిర్మాణాన్ని జీహెచ్‌ఎంసీ సిబ్బంది శుక్రవారం కూల్చి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇక ముందు ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా.. జీహెచ్‌ఎంసీ గ్రౌండ్

తాగి పాడేసిన మద్యం బాటిల్స్‌ను తొలగిస్తున్న యువకుడు

మైలార్‌దేవ్‌పలి : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో అధికారుల పర్యవేక్షణ లోపంతో మందుబాబులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో గ్రౌండ్‌లోకి చొరబడి మందు సేవిస్తున్నారని ప్రజలు వెల్లడిస్తున్నారు. గ్రౌండ్ పూర్తిగా మందు సీసాలతో దర్శనమిస్తున్నదని, తాగిన మద్యం సీసాలను అక్కడే పగులగొట్టి వెళ్తున్నారని వాపోతున్నారు. వాచ్‌మెన్ ఉండి కూడా లేన్నట్లుగానే ఉన్నదని, ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు, పుట్‌బాల్, క్రికెట్ ఆడేవారికి ఇబ్బందిగా మారిందని అంటున్నారు. ప్రతి రోజు వీటిని తామే తొలగించుకోవాల్సి వస్తుందని, అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహాగణపతి ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

హిమాయత్‌నగర్ : ఖైరతాబాద్ మహాగణపతి ప్రతిష్ఠాపనకు అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. రూ.1.60 కోట్లతో శుక్రవారం అవంతినగర్, ముత్యాల్‌బాగ్ బస్తీలో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ మహాలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ ప్రేరాజు, నారాయణగూడ జలమండలి డీజీఎం కృష్ణ పాల్గొన్నారు.

చెట్లకొమ్మలు తొలగింపు షురూ..

వినాయక పండుగ నేపథ్యంలో విగ్రహాలను నిమజ్జనం తరలించే క్రమంలో ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు హిమాయత్‌నగర్ డివిజన్‌లో చెట్లకొమ్మల తొలగింపు ప్రక్రియ షురువైంది. నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎస్సై షఫీ పర్యవేక్షణలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది హిమాయత్‌నగర్, విఠల్‌వాడి, నారాయణగూడ, లిబర్టీ, హైదర్‌గూడ ప్రాంతాల్లోని ప్రధానరోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను తొలగించారు.

సమన్వయంతో పనిచేయాలి

జూబ్లీహిల్స్, ఆగస్టు 30 : గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖలు, జీహెచ్‌ఎంసీలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా సూచించారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనుమతులు ఉన్న మండపాల వద్ద అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన యాత్రసాగే రహదారుల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, రహదారులకు ఇరువైపులా చెట్లుఅడ్డుగా లేకుండా చూడడం, పకడ్బందీ పారిశుధ్య నిర్వహణతో పాటు దోమలు విజృంభించకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు, బేబీ పాండ్ల ఏర్పాటు, వాటివద్ద సౌకర్యాలు.. తాగునీటి వసతి, మండపాల వద్దే శాంతి భద్రతల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై పూర్తిస్థాయి సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో ఈఈ రాజ్‌కుమార్, ఇన్‌చార్జ్ ఏఎంసీ బాల్‌రాజ్, ఇన్‌చార్జి ఏసీపీ జె.కృష్ణ వేణి, ఏఎంఓహెచ్ డాక్టర్ పి.సాల్మన్, ఎంటామాలజీ ఏఈ సావిత్రి, డిప్యూటీ ఈఈలు శ్రీరాములు, రామరాజు, పోలీసు, విద్యుత్, యూసీడీ, వీధి దీపాలు, యూబీడీ, వివిధ విభాగాధికారులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్స్‌తో సమానంగా వేతనాలివ్వాలి

కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌కు సమాన పనికి సమాన వేతనాలు అందించాలని, రెసిడెన్షియల్‌తో సమానంగా వేతనాలు చెల్లించాలని ప్రొగ్రెసీవ్ కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శుక్రవారం లక్డీకాపూల్‌లోని జిల్లా విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం ఇచ్చిన హామీ మేరకు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఈశ్వరి, సుశీల, కాంతమ్మ, కమల, స్వప్న పాల్గొన్నారు.

- ఖైరతాబాద్

వెంగళరావునగర్ : విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఇస్రో అసిస్టెంట్ డైరెక్టర్, సైంటిస్ట్ వి.శేషగిరిరావు అన్నారు. బంజారాహిల్స్, రోడ్ నం.7లోని మెరీడియన్ స్కూల్లో మోడల్ ఐక్యరాజ్యసమితి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మెరీడియన్ స్కూల్ 9వ మెరిడియన్ మోడల్ ఐక్యరాజ్య సమితి ఎడిషన్‌లో భాగంగా మూడురోజులు నిర్వహించే కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు.

తుల్జాభవాని రేణుకాఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా వినయ్‌రెడ్డి

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ తుల్జా భవాని రేణుకా ఎల్లమ్మ ఆలయం నూతన కమిటీని శుక్రవారం ఎనుకున్నారు. చైర్మన్‌గా వినయ్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా బనావాత్ రాములునాయక్, కార్యదర్శి కందాడ బాబురావు, సహాయ కార్యదర్శి రాజేందర్, కోశాధికారి రాంరెడ్డి ఎన్నుకున్నారు. సభ్యులు ఆలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు.

- బండ్లగూడ

ఆపన్నులకు అండగా..

ఖైరతాబాద్ : అనాథలు, వృద్ధులు, రోగగ్రస్తులకు భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా చేయూతనందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కుమారస్వామి తెలిపారు. ఇటీవల చేయూత వుమెన్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ సంరక్షణలో ఉన్న 65 మంది హెచ్ఐవీ సోకిన పిల్లలకు న్యూట్రిషియన్ ఆహారం అందజేసినట్లు తెలిపారు. అలాగే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆనంద నిలయంకు చెందిన వృద్ధులు, పిల్లలకు నెలకు సరిపడా నిత్యవసరాలు అందజేశామని, భవనం అభివృద్ధికి రూ.50 వేలు అందజేసినట్లు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతున్న కేంద్రం

హిమాయత్‌నగర్ : మతోన్మాద రాజకీయాలకు కేంద్రం పాల్పడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటి నరసింహ, నగర కార్యదర్శి ఛాయదేవి ఆరోపించారు. సాయుధ పోరాట వారోత్సవాలకు ప్రచార కటౌట్‌ను ఎస్ఎన్ రెడ్డి భవన్ వద్ద ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు .శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, సీపీఐ నగర సహాయ కార్యదర్శి యాదగిరి, నాయకులు కిషన్, సబ్బురాజమౌళి, కల్యాణ్, అనిల్, శేఖర్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా బాధ్యతలను స్వీకరించిన శ్రీధర్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రపల్లి యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. యాదగిరి మాట్లాడుతూ.. అత్తాపూర్‌లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

- బండ్లగూడ

నిరాశ్రయులకు బాసటగా నిలవాలి

కేరళలోని వాయనాడ్‌లో వరదలతో నిరాశ్రయులైన ప్రజలకు బాసటగా నిలవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం.నరసింహ అన్నారు. వరద బాధితుల కోసం సేకరించిన నిధిని శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో బాల్‌రాజ్‌కు జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కార్య నిర్వాహక అధ్యక్షుడు బొడ్డుపల్లి కిషన్ అందజేశారు.

- హిమాయత్ నగర్

ప్రాజెక్టర్, స్క్రీన్ అందజేత

బస్తీల్లో కంప్యూటర్ అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు నడుం బిగించాయి. శుక్రవారం రాత్రి షేక్‌పేట్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రైమ్ సాఫ్ట్ సంస్థ కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ప్రొజెక్టర్, స్క్రీన్‌ను సేవా భారతి సంస్థకు విరాళంగా అందించారు. విశ్వ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మిడ్ టౌన్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ కోహినూర్ సంస్థలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

- జూబ్లీహిల్స్